

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం , 23 డిసెంబర్ 2023




# భక్తుల జయజయ ధ్వానాల మధ్య
# రామయ్య నదీ విహారం















**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) -** భక్తుల జయ జయ ద్వానాలు...శ్రీరామ నామం నడుమ పవిత్ర గౌతమీ నదిలో హంస వాహన రూపమైన నౌక పై మంగళ వాయుద్యాలు, వేదపారాయణం మధ్య భద్రాద్రి రాముడు సీతా లక్ష్మణ సమేతంగా సూర్య ప్రభ వాహనంపై వేంచేసి భక్తులను అనుగ్రహించారు.



2 లో..

# భక్తుల జయ జయ ధ్వనాల మధ్య రామయ్య నదీ విహారం











పంచభూత ప్రసన్నంగా ఐదు మార్లు రామయ్య నదీవిహారం నయనానందకరంగా సాగింది. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో గల హంస వాహనంపై రామయ్య విహారం చేయడంతో గోదారమ్మ మురిసిపోయుంది. భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 13 నుండి మత్స్య, కూర్మ, వరాహ, వామన, నృసింహ, పరశురామ, బలరామ, శ్రీరామ, శ్రీకృష్ణ అవతారాలలో భక్తులకు దర్శనం ఇచ్చిన రామయ్యకు శుక్రవారం పవిత్ర గౌతమీ నదిలో తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామయ్య నదీవిహారం తిలకించిదానికి వచ్చిన భక్తులతో నదితీరం భక్తజన సంద్రముగా మారింది... నది వివాహారం జరుగుతుండగా కాల్చిన బాణాసంచా వెలుగులు ప్రత్యేక అర్చనంగా ఆకర్షణగా నిలిచాయి దివి నుండి దేవతలు భూమిపై నది వ్యవహారం చేస్తున్న రామయ్యపై పూల వర్షం కురిపిస్తున్నట్లుగా ఉంది. ఉత్సవాలు చివరి రోజు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక తిరుమంజనం నిర్వహించి అనంతరం తిరుమంగై అల్వార్ పరమ పదోత్సవము గావించారు. సాయంత్రం 4 గంటలకు ప్రధాన ఆలయం నుండి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ స్వామివారు గోదావరి నది తీరానికి బయలుదేరారు. అక్కడ ప్రత్యక్షంగా అలంకరించిన హంస వాహనంపై స్వామివారిని వేంచేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఐదుసార్లు నది వివాహారం పూర్తి అయిన తర్వాత రామయ్య ప్రధానాలయానికి చేరుకున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, పాల్గొనగా ఆర్డీవో మంగీలాల్ ఏఎస్పి పరితోష్ పంకజ్ రామాలయం ఈవో రమాదేవి, సిఐ నాగరాజురెడ్డి పర్యవేక్షించారు.









# ఎవ్వరి కోసం... ఎందుకోసం...!

**- ఎన్నికలన్నారూ.... ఈ ఆర్భాటాలెందుకు.....**

**- సింగరేణి డే ఉత్సవాలు ఎన్నికల కోడ్‌కు ఆటంకం కావా...?**

**- ప్రతి విషయంలో ఎన్నికల కోడ్ అనే అధికారులు ఏం చెబుతారు...**

**- సింగరేణి డే కోసం లక్షలాది రూపాయాల దుర్వినియోగమా....**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వరంగ సంస్థ అయిన 135 యేళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలంటూ యాజమాన్యం చేస్తున్న హడావుడి... ఎవ్వరికోసం... ఎందుకోసమంటూ సర్వత్ర ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒక వైపు సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఎన్నికల కోడ్ అమలులో ఉందంటూ ప్రతి విషయంలోను దాటవేస్తున్న యాజమాన్యం ఈ ఉత్సవాలు జరపడంలో ఉత్సాహం ఎందుకు చూపుతన్నారో... ఎవ్వరికి అంతుపట్టని చిక్కు ప్రశ్నలా మారింది. 7వ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కార్మికవర్గం వారి కుటుంబసభ్యులు, బంధువర్గంతో పాటు ఎన్నికలపై ఆసక్తి ఉన్న ప్రతి రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం తమతమ సంఘాలను గెలిపించుకునేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారన్న విషయం యాజమాన్యానికి తెలియనిది కాదు. అసలే అనేక అవాంతరాలు దాటుకుంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో 5 జాతీయ కార్మిక సంఘాలతో పాటు 12 కార్మిక సంఘాలు ఎన్నికల బరిలో నిలిచాయి. ఎవ్వరి హడావుడిలో వారు ఉన్న సమయంలో సింగరేణి డే పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. 6 జిల్లాల్లో విస్తరించి ఉన్న 11 ఏరియాలు నిర్వహిస్తున్న యాజమాన్యం లక్షలాది రూపాయాలు వ్యయం చేస్తుంది. ఎన్నికల సమయంలో సింగరేణి డే నిర్వహించుకోవడం యాజమాన్యానికి, సంస్థ ఉన్నతాధికారులకు సంతోషం కలుగుతుందేమో తప్ప కార్మికవర్గానికి ఇదేంటీరా... బాబు అన్న చందంగా వ్యాఖ్యానలు వినిపిస్తుయి. గత పదేళ్ళ కాలంలో సింగరేణి ఎలాంటి అభివృద్ధి జరిగిందో యాజమాన్యం వెల్లడించే నివేదికలో మాత్రమే ఉంటుంది తప్ప ఆచరణలో మాత్రం కనిపించదన్న వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. సింగరేణి డే పేరుతో కార్మికసంఘాలను, కార్మికవర్గాన్ని మబ్యపెట్టేందుకు యాజమాన్యం విఫల ప్రయత్నిస్తుంది. అలాగే ఉత్తమ కార్మికవర్గం, ఉత్తమ అధికారులు అనే పేరుతో కార్మికులను అధికారులను పట్టు శాలువలతో సత్కరించి బహుమతులు పంపిణి చేయడం ఎన్నికల కోడ్ కిందకు రావా.. అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏమైనా పత్రికల వారి విషయానికి వచ్చే వరకు యాజమాన్యంతో పాటు జనరల్ మేనేజర్స్ కూడా ఎన్నికల కోడ్ అంటూ కుంటి సాకులతో మోకాళ్ళడుతున్నారన్న విషయంపై పాత్రికేయులు వ్యాఖ్యనిస్తున్నారు. సంస్థ ప్రధాన కార్యాలయ కేంద్రంగా ఉన్న కొత్తగూడెం నడిఒడ్డులో గల ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. సింగరేణి డే ని నిర్వహించాల్సిందే కానీ ప్రతి విషయంలోనూ ఎన్నికల కోడ్ ఉందంటూ చేయాల్సిన పనులను చేయకుండా ఆపడమేమిటంటూ వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ జట్టు కి భద్రాద్రి కుర్రాడు ఎంపిక



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - ప్రస్తుతం గుజరాత్‌లోబి బి సి ద్వారా నిర్వహించబడుతున్న దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన జూనియర్ క్రికెట్ టోర్నమెంట్‌లలో ఒకటైన విజయ్‌మర్చంట్ ట్రోఫీకి భద్రాచలం పట్టణానికి చెందిన వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ అయిన కె.రామ్ పార్ధవ నాయుడు,తెలంగాణ అండర్ -16 రాష్ట్ర జట్టు తరపున ఆడటానికి ఎంపిక అయ్యాడు. భద్రాచలంలో పుట్టిపెరిగిన రామ్ 7తరగతి వరకూ క్రాంతి విద్యాలయంలో చదివి క్రికెట్ పై మక్కువతో హైదరాబాద్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారం బ్రాంచ్ లోజాయిన్ అయ్యాడు.2022-23 సంవత్సరానికి గాను హెచ్ సి ఏ స్కూల్ లీగ్ మ్యాచ్ లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరుపున 183 (27 ఫోర్స్) సెంచరీ తో అత్యదిక వ్యక్తిగత స్కోర్ ని సాధించాడు అంతేకాకుండా 2022-23 ఢిల్లీ లో ఎమ్మెస్ ధోని అకాడమీ నిర్వహించిన %మీా% ఎమ్మెస్ ధోని క్రికెట్ టోర్న కి, 2023 జనవరిలో వివిధ దేశాలనుండి వచ్చిన జట్ల తో లక్నో లో సిటీ మౌంటెస్సోరి స్కూల్ నిర్వహించిన సిక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వహిచిన లెగ్యు కి తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహిచాడుఈ క్రమంలో రామ్ పార్ధవ్ 2023-24 సంవత్సరానికి గాను లీగ్ మ్యాచ్‌లలో రెండు సెంచరీలూ, ఒక అర్ధ సెంచరీ తో(121,103,67)అద్భుతం గా రాణించాడు, అంతే కాకండా మే నెలలో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం లో హెచ్ సి ఏ నిర్వహించిన ఓపెన్ సెలెక్షన్ లో రాష్ట్రం నుండి సుమారు1500 మంది ఆటగాళ్లు పోటీపడగా నాలుగు పర్యయయాలు వడపోతల తర్వాత 30 మంది ఆటగాళ్లలో ఒకడి గా హెచ్ సి ఏ ఈ స్టేట్ క్యాంప్" కి సెలెక్ట్ అయ్యాడు...అలాగే హెచ్ సి ఏ నిర్వహించిన విజయ్‌మర్చంట్ ప్రాబబుల్ మ్యాచ్ లో ఓపెనర్ గా వచ్చి అజేయ శతకం (138లి(25లి4)) తోపాటూ కీపర్ గా 7 క్యాచ్‌లు తీసుకుని, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ గా స్టేట్ టీమ్‌లో స్థానం సంపాదించాడు. రామ్ తన క్రికెట్ శిక్షణ గురించి మాట్లాడుతూ 2019 నుండి ఇప్పటి వరకు తనకు క్రికెట్ లో శిక్షణ ఇచ్చిన తన గురువు "యాసీన్ బేగ్" అని, నాకు ఆట మీద ఉన్న మక్కువని చూసి,తననుండి ఎటువంటి ఫీజు ఆశించకుండా, తనకి ఉచితం గా శిక్షణ ఇచ్చారని, తనని మానసికంగా,శారీరకంగా ఎంతో దృడంగా తీర్చిదిద్దారని,తన గురువు వల్లనే తాను ఈరోజు రాష్ట్రానికి ప్రతినిధ్యం వహించగలుగుతున్నాను అని రామ్ తెలిపాడు. క్రికెటర్ గా సాధన చేస్తున్న ఇంత తక్కువ సమయంలోనే రాష్ట్రానికి ప్రతినిధ్యం వహించడం నిజంగా తన అదృష్టం గా భావిస్తున్నా అని,ఇది అంతా తన గురువు చలవే అని,అంతే కాకుండా తనకి క్రికెట్ లో ఓనమాలు నేర్పిన బుజ్జి సార్ కి,తనకు ఎప్పుడూ అమూల్యమైన సూచనలు, సలహాలూ ఇస్తూ తనని ప్రోత్సాహిస్తుండే లల్లూ సర్ కి, ప్రాక్టీస్ సీజన్లో మెలకువలు నేర్పిన సుబ్బు సార్ కు నేను ఎప్పుడు రుణపడి ఉంటానని రామ్ తెలిపాడు.ఇకముందు కూడ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నానని, దానికోసం శక్తివంచన లేకుండ కృషిచేస్తానని, తప్పకుండ క్రికెట్ లో మంచి ఫలితాలను సాధిస్తానని, ఆ భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దీవెనలు పెద్దలు ఆశీర్వదించాలని రామ్ తెలిపారు.



# పైరవీలు చేసే దళారీలను నమ్మవద్దు

**- ఫ్రెండ్లీ పోలీసింగ్ భద్రాద్రి జిల్లా పోలీసుల లక్ష్యం**
**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించం**
**- ప్రజలు సమస్యలపై తమను నేరుగా కలువ వచ్చు**
**-సిఐ బి రాజగోపాల్**



చర్ల,సూర్య (మేజర్ న్యూస్)- తమ పబ్బం గడుపుకునేందుకు కొంతమంది మధ్య దళారీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ పైరవీలు చేస్తున్నారని, అటువంటివారిని నమ్మవద్దని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తమ వద్ద సమస్య పరిష్కరించుకోవాలని చర్ల సిఐ బి రాజగోపాల్ వెల్లడించారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఏమైనా సమస్యలు ఏర్పడి పోలీస్ స్టేషన్ కు రావలసిన అవసరం ఏర్పడితే దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా తమను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్, ఓఎస్ డి టి సాయి మనోహర్, భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము,తమ సిబ్బంది కట్టుబడి పని చేస్తున్నామని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు.కొంతమంది వ్యక్తులు పోలీస్ స్టేషన్ లో పైరవీలు చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతూ దళారీలుగా అవుతారమెత్తారని తమ దృష్టికి వచ్చిందని, అటువంటివారు తమ పద్ధతులు మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడేది లేదని హెచ్చరించారు. అలాగే మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో కొంతమంది వ్యక్తులు మావోయిస్టు కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందిస్తూ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమకు సమాచారం ఉన్నదని, ఇప్పటికైనా వారిలో మార్పు రాకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్యలపై తమ దగ్గరికి వచ్చిన ప్రజలను కుటుంబ సభ్యుల వలె, ఫ్రెండ్లీ పోలీసింగ్ తో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతీ ఒక్కరూ నేరుగా తమని కలిసి సమస్య విన్నవించుకోవచ్చని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సైలు టి వి ఆర్ సూరి, నర్సిరెడ్డి, వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది రవీంద్ర,బాలకృష్ణ,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**-మైనారిటీ జిల్లా అధ్యక్షులు**
**ఎండీ. యాకూబ్ పాషా**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాల్లో పని చేస్తున్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 204 మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న సుమారు 7570 మంది బోధన , బోధనేతర సిబ్బందితో పాటు గురుకుల సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు విడుదలకు నోచుకోలేదని అన్నారు.3 రోజుల్లో క్రిస్మస్ పండుగ సమీపిస్తుండంతో వేతనాలు అందక ఉద్యోగులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు విడుదల అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు




పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - గణిత పితామహుడు రామానుజన్ తన జీవితం లో ప్రతిదాన్ని అంకెలు, సంఖ్యలతోనే చూశారు.ఏది మాట్లాడిన, ఏం చేసిన అందులో లాజికల్ కోణాలు అందర్నీ ఆశ్చర్యపరిచేవి.ఎప్పుడో 130 ఏళ్ల కిందటి ఈ ప్రపంచమే ఆశ్చర్యపోయిన గణిత మేధావి ఇండియా లో పుట్టాడు.ఆయన ఆలోచనలు, చేసిన లెక్కలు,వేసిన ఫార్ములాలు అన్ని అద్భుతమే అస్సలు అలా ఎలా ఆలోచించగలిగాడు అని అంతా షాక్ అయ్యేవారు. అందుకే గణిత శాస్త్రంలో రామానుజన్ చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించింది.2012నుండి డిసెంబర్ 22ను మనం నేషనల్ మాథమాటిక్స్ డే గా జరుపుకుంటూ శ్రీనివాస రామానుజన్ గుర్తు చేసుకుంటాం. ఈ సందర్భంగా ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో ఘనంగా గణిత దినోత్సవం నిర్యహించారు. పైథాగారస్ సిద్ధాంతం, యురాల్స్ లా, త్రిజ్ఞామాత్రికల్, పాస్కల్ త్రిబుజం గురించి వివరించారు .సందర్భంగా పాఠశాల లో క్విజ్, వ్యాస రచన పోటీలు, వకృత్వ%శీ% లాంటి పోటీలు నిర్వహించడం జరిగింది.ప్రిన్సిపాల్ అంకం సురేష్ స్వయంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కాబట్టి గణిత శాస్త్ర%శీ% యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ ఖాదర్, ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీతో పేదలను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులు
### -పోలీసులు హెచ్చరించినా మారని తీరు

చర్ల ,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా కొనసాగిస్తున్నారు. లోకల్ వాళ్లే కాకుండా ఆంధ్ర వాళు ళ్ళ కూడా దీనిలో భాగస్వాములే గిరిగిరి దందాతో పాటు ఫైనాన్స్ ప్యాపారం నిర్వహిస్తున్నారు. పేదలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులే లక్ష్యంగా ఈ దందా కొనసాగుతోంది. అప్పు ఇవ్వడానికి పట్టాదారు పుస్తకం, బంగారం, వాహనాల పత్రాలను తనఖా పెట్టుకుని అధిక వడ్డీతో డబ్బులు అందజేస్తున్నారు. అప్పు తీర్చని యెడల వాటిని జప్తు చేస్తున్నారు. పట్టణాల్లో ఫైనాన్స్ దందా కొనసాగుతుండగా, గ్రామాల్లో గిరి గిరి దందా సాగుతోంది. మండలంలో పెట్రేగిపోతున్న ఫైనాన్స్, గిరిగిరి మాఫియాపై ఎలాంటి చర్యలు తీసుకోపోవటంతో వాళ్ళ వ్యాపారం మూడు పువ్వులు అరుకాయల్లాగా సాగుతుంది దీనికి సంబంధించి చర్ల మండలంలోని ప్రైవేట్ ఫైనాన్స్ దారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలనీ వారందరినీ వెంటనే అదుపులోకి తీసుకోని విచారించి బాధితులకు తగు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి వినతి పత్రం సమర్పించటానికి వెళితే మండల రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడంతో రెవిన్యూ అధికారి జూనియర్ అసిస్టెంట్ షాలిని కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ గ్రామాలలో నిత్యం కూలీ పని చేస్తూ అరకోర వసతులతో బతుకుతున్న మధ్యతరగతి కూలీ రైతులను లక్ష్యంగా చేసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న చర్ల మండలంలోని స్థానిక,ఆంధ్ర ఫైనాన్స్ దారులు ఇచ్చిన ఫైనాన్స్ రుణాలు మాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొగ్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు ముసలి సతీష్ అన్నారు దీనిపై తక్షణమే స్పందించి స్థానిక రెవెన్యూ అధికారులు వ్యాపారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు గతంలో ఈ సమస్య మీద అనేకమంది వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని అయినా కూడా అధికారులు స్పందించకపోవడంతో వ్యాపారులు పెచ్చిరేగిపోయి అధిక వడ్డీలు వసూలు చేస్తూ గ్రామాలలో అప విపరీమీతమైన వడ్డీలు వసూలు చేస్తున్నారు అధికారులు స్పందించకపోతే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు వ్యాపారుల దగ్గర ఫైనాన్స్ లు తీసుకొని ఉంటే కట్టని అవసరం లేదని పిలుపునిచ్చారు అవసరం అయితే ఆ వ్యాపారుల లిస్ట్ విడుదల చేస్తామని అప్పటికైనా స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని సతీష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరిగిడి నరేష్, బాను, ప్రకాష్, సమ్మక్క, బాయమ్మ, రామలక్ష్మి, రాణి, రాజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు

**గ్రామాలు, తండాల్లో పుట్ట గొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు**

**-మండలంలోనే సుమారు 200 బెల్ట్ షాపులు**

**-సంబంధిత శాఖ అధికారులే ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు**





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** –భద్రాద్రి జిల్లా లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తూనే ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ దుకాణాలను ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. జిల్లాలో అనుమతులు పొందిన వైన్స్ దుకాణాల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్ట్ దుకాణాలకు తరలుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధాల్లోనే బెల్ట్ దుకాణాల నిర్వహణకై ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లెల్లో బహిరంగంగానే బెల్ట్ దుకాణాలు నడుస్తున్నప్పటికీ అడ్డుకోవాల్సిన సంబంధిత శాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రామాలు, తండాల్లో బెల్ట్ దుకాణాలు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా నిరోధించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నాను. ఒక వైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే మరో వైపు బెల్ట్ దుకాణాలు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. నింబధనలకు వ్యతిరేఖంగా ఈ దుకాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. భద్రాద్రి జిల్లా లో బెల్ట్ దుకాణాల్లో మద్యం బాటిళ్లను ఎమ్మార్పీ కంటే రూ 20 నుంచి రూ.50 వరకు అధికంగా విక్రయిస్తున్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు ముఖ్య గ్రామాల్లో మాత్రమే మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మద్యం ప్రియులకు సౌకర్యవంతంగా గ్రామాల్లోనే ఈ బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. లేకుంటే మద్యం కోసం పట్టణ ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉన్న గ్రామాల్లోనే మద్యం అందుబాటులో ఉండటంతో మద్యం ప్రియులు అక్కడే కొనుగోళ్లు చేస్తున్నారు. మద్యం దుకాణాల్లో కంటే రూ.20 నుంచి 50 లు అధికమైనప్పటికీ జోరుగా విక్రయాలు కొనసాగుతున్నాయి. బెల్ట్ దుకాణాలను నిరోధించాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో వీటి ద్వారా మద్యం విక్రయాలు యథేచ్ఛగా కొనసా గుతున్నాయి.వీటి ద్వారా మద్యం వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతుది. ఊరూరా బెల్ట్ ఇప్పటి వరకు అధికారులు బెల్ట్ షాపులపై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఆడపాదడప బెల్ట్ షాపులపై దాడులు చేసి మద్యం పట్టుకున్నారే తప్ప ఇతర సమయాల్లో బెల్ట్ షాపులపై దాడులు చేసిన దాఖలా లు లేకపోయాయి. లక్ష్మీదేవిపల్లి మండలంలోనే సుమారు 200 బెల్ట్ షాపులు ఉన్నాయ్ అంటే పరిస్థితి ఎంత వరకు దిగ్గజరిందో అర్థం చేసుకోండి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నా ఈ విక్రయాల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బదిలీ వర్కర్ డెసిగ్నేషన్ ను రద్దు చేయిస్తాం

**- మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలుకు కృషి చేస్తాం**

**- ఏబికేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, బిఎంఎస్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హెడ్ ఆఫీసు వద్ద కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ, సిపిఆర్ఎంఎస్,ఎన్ ఈ సభ్యులు పి. మాధవ నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి టిఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ కోల్ ఇండియాలో బదిలీ వర్కర్ డెసిగ్నేషన్ రద్దు చేసి రెండు దశాబ్దాలుగ గడుస్తున్న సింగరేణిలో దాన్ని కొనసాగించటం శోచనీయమన్నారు. బిఎంఎస్ గుర్తింపు సంఘం అయిన వెంటనే బదిలీ వర్కర్ డెసిగ్నేషన్ ని రద్దు చేయించి జనరల్ మజ్దూర్ గా నియమకాలు చేపిస్తామని పేర్కొన్నారు. జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ మార్చి గౌరవప్రదమైన డిజిగ్నేషన్ ఇప్పించేలాగ కృషి చేస్తామని, సింగరేణిలో అన్ని డిజిగ్నేషన్లు అనగా జూనియర్ అసిస్టెంట్ నుండి పిఏ వరకు, అన్ని డిజిగ్నేషన్ల విషయంలో ఇతర పబ్లిక్ సెక్టర్స్ లో మెరుగైన క్యాడర్స్ స్కీంను సమీక్షించి అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు.అధికారం ఉన్నా లేకపోయినా కార్మికుల కోసం సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న బిఎంఎస్ ను ఒక్కసారి గుర్తింపు సంఘంగా అవకాశం ఇచ్చి ఆదరించి కాగడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకము, ఆదాయపు పన్ను రియంబర్స్మెంట్, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ. నరేంద్ర బాబు, కార్పోరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జి వి కృష్ణారెడ్డి , కార్పొరేట్ కార్యదర్శి ఊట్ల గణేష్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, భూపతి అప్పారావు, సంగం చందర్, నాగేశ్వరరావు, బి రాంసింగ్, రాజమౌళి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.







## ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నాగా సీతారాములు కు అవకాశం ఇవ్వాలి

**-జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీంపాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ సీనియర్ నేత, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కు అవకాశం ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఖమ్మం ఎంపీగా బరిలో దిగే అవకాశాలు ఉన్నాయని, కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆయన పేరును పరిశీలిస్తోందని తెలిపారు. గత రెండు పర్యాయాలు బీసీ సామాజిక వర్గానికి చెందిన నాగా సీతారాములు కొత్తగూడెం అసెంబ్లీ సీట్ ఆశించినప్పటికి అధిష్టానం వేరే వారికి టికెట్ కేటాయించి ఆయనకు అన్యాయం చేసిందనే భావన కార్యకర్తల్లో ఉందని, అయినప్పటికీ పార్టీకి నిబద్దతతో పనిచేసి టికెట్ ఇచ్చిన అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే వనమా పార్టీ మారిన తర్వాత కాంగ్రెస్ కార్యకర్తలకు అండగ ఉండి పార్టీ బరువు బాధ్యతలు మోసి, కరోనా సమయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తన ట్రస్ట్ ద్వారా ఎన్నో సవా కార్యక్రమాలు చేసిన నాగా సీతారాములు కు ఖమ్మం ఎంపి టికెట్ ఇవ్వాలని ఆయన అనుచరులు అధిష్టానాన్ని కోరుతున్నారన్నారు. గత 20 సంవత్సరాలనుండి పార్టీకి విధేయులుగా పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తు గత 2 సార్లు కొత్తగూడెం నియోజకవర్గం టికెట్ రేసులో ఉన్నారన్నారు. 2018 ఎన్నికల్లో వనమా వెంకటేశ్వర రావు, 2023 ఎన్నికల్లో పొత్తుల్లో ఉన్న సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపులో నాగా సీతారాములుది కీలక పాత్ర పోషించారన్నారు. బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగా జరిగిన 2023 ఎన్నికల్లో కూనంనేనికి భారీ మెజార్టీ రావడం వెనక సీతారాములు కృషి ఎంతో ఉందని, ఈ విషయాలను పరిగణలో తీసుకోని ఖమ్మం ఎంపి అభ్యర్థిగా బీసీ సామజిక వర్గానికి చెందిన నాగా సీతారాములుకు టికెట్ ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. స్వలాభం కోసం ఎన్నికల వేళ పార్టీని వదిలి వెళ్లిన వాళ్లు నేడు కేవలం పదవుల మీద కాంక్షతో మళ్ళీ కాంగ్రెస్ అంటు తిరుగుతున్నారని ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలిసిన ఎక్సైజ్ సీఐ నాగయ్య

దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) – ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో అశ్వారావుపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను అశ్వరావుపేట ఎక్సైజ్ సీఐ కరెంగుల నాగయ్య శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ ,సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జారెను కలిసిన వారిలో ఎక్సైజ్ సీఐ నాగయ్య తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కాసాని నాగ ప్రసాద్ ఉన్నారు.



# నేడే వైకుంఠ ఏకాదశి పర్వదినం



## - వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత
## -భక్తులుకు ఉత్తర ద్వార దర్శనప్రాప్తి

వైరాసూర్యమేజర్ న్యూస్ః

వైరా కోదండ రామాలయం లో మరియు మండలంలో ని గొల్లపూడి లోని శ్రీ పులిగోండ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో వైరా హరిహర అయ్యప్ప క్షేత్రం శిరిడి సాయిబాబా మందిరం తో పాటుగా అన్ని రామాలయ దేవాలయాల్లో ఈ రోజు శనివారం తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి పంచామృత పంచసూక్త స్వప్న తిరుమంజనం అభిషేకం ఉదయం ఐదు గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పవళించిన రీతిగా శేష పాన్పుపై మరియు గరుడ వాహన కొలువు ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని మోక్ష ప్రాప్తి మరియు రామాలయాల్లో తీర్థ ప్రసాదము స్వీకరిస్తారు విశిష్టత ఏమిటంటే ముక్కోటి ఏకాదశి వైష్ణవులు మోక్షాద్ ఏకాదశి అని పిలువబడే ఈ పవిత్రమైన రోజున విష్ణు భక్తులైన వైష్ణవులు విష్ణువు యొక్క దివ్య నివాసమైన వైకుంఠనికి ప్రవేశ ద్వారం విస్తృతంగా తెరుచు ఉంటుందని నమ్ముతారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న విష్ణు దేవాలయాల్లో వివిధ ఆచారాలు మరియు వేడుకలు నిశితంగా నిర్వహించబడతాయి వీటిలో వేదాలు నాళయిర దివ్యప్రబంధం మరియు శ్రీ వైకుంఠ గధ్యం వంటి పవిత్ర గ్రంధాల నుండి ప్రత్యేక ప్రార్థనలు ఉనాయి వైకుంఠ ద్వార పూజ ప్రాకరోత్సవం ఊయల పూజ యజ్ఞలు ఉపన్యాసాలు ప్రసంగాలు అన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. వైకుంఠ హిందూ పురాణాలలో సంరక్షక దేవత అయిన విష్ణు నివసించే ప్రాంతాన్ని సూచిస్తుంది వైష్ణవుల కోసం విష్ణు పాద లేదా విష్ణు యొక్క అంతిమ పాదాలు అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి ఎందుకంటే ఇది విష్ణు మరియు అతని భక్తులకు స్వచ్ఛమైన మంచితనం మరియు స్వచ్ఛతతో కూడిన స్థితి అని నమ్ముతారు ధనుర్మాసం వ్రతం మరియు దాని సంబంధిత పూజ సమయంలో వైకుంఠ ఏకాదశి ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది చాలామంది వైష్ణవులు ధనుర్మాసం మొత్తం ఉపవాసం ఉంటారు శ్రీ వైష్ణవ సాంప్రదాయాలకు అనుగుణంగా నిగ్రహాన్ని పాటిస్తారు మరియు ఆహార పరిమితులను పాటిస్తారు విష్ణు పురాణం ప్రకారం వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం పాటించటం అనేది హిందూ క్యాలెండర్లో సంవత్సరంలో మిగిలిన 23 ఏకాదశిలో ఉపవాసం ఉండటంతో సమానం అయితే వైష్ణ సంప్రదాయంలో ప్రతి ఏకాదశి నాడు శుక్లపక్షం మరియు కృప పక్షం రెండింటిలోనూ ఉపవాసం తప్పనిసరి ఏకాదశి ఉపవాసం చేయడం ఇతర మతపరమైన ఆచారాల కంటే పవిత్రమైనదిగా పరిగణించబడతాయి ఈ పవిత్రమైన రోజున పక్షంలో పక్షం రోజుల్లో 11 వ రోజు పూర్తి ఉపవాసం పాటించాలి మరసటి రోజు ద్వాదశి 12వ రోజు భోజనం పోషకమైంది వైకుంఠ ఏకాదశి ఉపవాసం దాని అనుచరులకు గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉంది ఎందుకంటే వారు ఒక రోజంతా ఉపవాసం మరియు శ్రద్ధతో ఉంటారు భక్తులు విష్ణువుకు ప్రత్యేక ప్రార్థన చేస్తారు అదే సమయంలో విష్ణు పేరున పునరావతు చేయడం మరియు ధ్యానం సాధనలో పాల్గొంటారు దశమి పిలవడే ఆచార ఆచారానికి ముందు రోజు వైకుంఠ ఏకాదశి వ్రతంలో పాల్గొనేవారు మధ్యాహ్నం భోజనం మాత్రమే తీసుకోవాలని సూచించారు ఏకాదశి నాడు మరుసటి రోజు వారు పూర్తి ఉపవాసం పాటించాలి మరియు విష్ణు పై దృష్టి కేంద్రీకరించిన ప్రార్థనలు మరియు ధ్యానం కోసం తమ సమయాన్ని విచ్చించాలి ఈ సమయంలో వారు బియ్యం తినడం కచ్చితంగా నిషేధించబడుతుంది రాత్రంతా వక్తలు మెలకువగా ఉంటారు మరియు జాగరణ కొనసాగిస్తారు చివరికి విష్ణు దేవాలయం సందర్శిస్తారు సాధారణంగా తెల్లవారుజామున మరోవైపు శైవ శక యొక్క అనుచరులు ఈరోజు నా త్రికోటి ఏకాదశిగా గుర్తిస్తారు ఇది అన్ని హిందూ మతాల్లోని దేవతలు శివుడికి నివాళులర్పిస్తారని నమ్ముతారు వైకుంఠ ఏకాదశి తేదీ సమయం మరియు ప్రాముఖ్యత సంతరించుకుంది వైకుంఠ ఏకాదశి వైకుంఠంలో 11 రోజున కూడా పిలుస్తారు ఇది హిందూ సాంప్రదాయాల్లో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది ఈ సందర్భాన్ని వైష్ణవులు విశిష్టమైన ఏకాదశిగా జరుపుకుంటారు ఆసక్తికరంగా ఇది మోక్షద ఏకాదశి లేదా పుత్రాద ఏకాదశి తో సమానంగా ఉంటుంది వైకుంఠ ఏకాదశి యొక్క ఆచారం ధను యొక్క సౌర మాసం యొక్క వృత్తి చెందుతున్న చంద్రపక్ష సమయంలో జరుగుతుంది.

# ఫ్యాక్షన్ పడగలో పండితాపురం!

## -ప్రభుత్వం మారిన ఇంకా పాత రోజులే!
## -పోలీసు పహార నడుమ బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్న ప్రజలు.! -పోలీస్ శాఖ నిర్లక్ష్య వైఖరి వల్ల సామాన్య ప్రజల విలవిల







కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

జిల్లాకు కూత వేటు దూరం అయినా జిల్లాలో అత్యంత సమస్య ఆత్మక గ్రామంగా పండితాపురం. (కొమ్మినేపల్లి ) గ్రామంచరిత్రకెక్కింది.నాలుగు దశాబ్దాల క్రితం ఉన్నత వర్గానికి చెందిన భూస్వామి వర్గానికి చెందిన వారి అనుచరులు గ్రామంలో అనేక అరాచకాలు దౌర్జన్యాలు చేసినారు అలా మొదలైన వారి రాజకీయ ప్రస్థానం1999 వరకు ఏక చత్రాధిపత్యంగానడిచింది. ఫలితంగాఎన్నో కుటుంబాలు చిందర వందర అయినాయి. నేటికీ కొందరు వి గతా జీవులుగానే బ్రతుకుతున్నారు. తరువాత బూర్జువ పార్టీల పంచన చేరిన భూస్వామి వర్గం లక్షాధికారుల స్థాయి నుంచి కోటీశ్వరుల స్థాయికి ఎదిగినారు. 2004వ సంవత్సరంలో అప్పటి సుజాతనగర్ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వెంకట్ రెడ్డిపై దాడి చేయగా దీనికి కలత చెంది ఆ వర్గంలోని ప్రధాన అనుచరులు వారి నియంతృత్వ పోకడలను ప్రశ్నించి బయటకు రాగా వారిపై కూడా దాడులు చేయించినారు. అనంతరంగ్రామం ఉన్నత వర్గం బలహీన వర్గం రెండు వర్గాలుగా విడిపోయింది. అయినను వారి అరాచకాలను తిప్పికొడుతూ నేటి వరకు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా గ్రామంలో శాంతి జరగాలనే ఉద్దేశంతో బలహీన వర్గాలకు చెందిన వారు ఒక వర్గం గా ఏర్పడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో కొందరు అరాచక శక్తులు గ్రామంలో అలజడులుసృష్టిస్తూ న్నారు. గ్రామానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ఆదాయాన్ని గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా నిధులు కొల్లగొట్టి ఖమ్మంలో ప్లాట్ల రూపంలో ఆస్తులు కూడగొట్టుకున్నారు. దాంతోపాటు అక్రమ మద్యం. చెరువులోని మట్టిని సైతం లూటీ చేసినారు.

దీనికి అదే సామాజిక వర్గానికి చెందిన ఉన్నత స్థాయిప్రజాప్రతినిధుల అండదండలతో ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ తప్పుడు కేసులు పెట్టి కటకటాల పాలు చేసినారు. ఫలితంగా గ్రామం నీటి ఆధునిక యుగములో కూడా ఫ్యాక్షన్ వారసత్వాన్ని మూటగట్టుకొని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీసుకుంటున్న ప్రజలు ఇప్పటికైనా అధికారులు స్పందించి పోలీసు పహారా తోనే రక్షణ కాకుండా అరాచక శక్తుల మూలాలను గుర్తించి గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కళాత్మక లెక్కల పాఠ్యాంశాల ప్రదర్శన

## - లక్ష్య టాలెంట్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

జాతీయ గణిత దినోత్సవ వేడుకలను లక్ష్యా టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహిం చారు. లెజెండ్రీ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామా నుజం జన్మదినం డిసెంబర్ 22 జాతీయ గణిత దినో త్సవంగా జరుపుకుంటాము. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామం లోని లక్ష టాలెంట్ స్కూలోని చిన్నారులు మ్యాథమెటిక్స్ కి సంబంధించిన ప్రాజెక్టు వర్కును తయారుచేసుకొని ప్రదర్శించారు. అనేక రూపాలలో చిన్నారులకు అర్థమయ్యే విధంగా కళాత్మక రూపాలలో లెక్కల పాఠ్యాంశాల పట్టికలను తయారుచేసి ప్రదర్శన చేపట్టారు. విద్యార్థినీ విద్యార్థుల లెక్కల పాఠ్యాంశాల కళాత్మక ప్రతిభను స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ విద్యార్థి విద్యార్థులను అభినందించారు. చిన్నారులకు కళాత్మక లెక్కల పాఠ్యాంశాల రూపకల్పన చేసిన అధ్యాపకులను ఈశ్వర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్య టాలెంట్ స్కూల్ అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి



**– ఎన్నికల వ్యయ నోడల్ అధికారిని విజయకుమారి**

ఖమ్మం, (సూర్య బ్యూరో)జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారము ఎన్నికల వ్యయ ఖాతాల రీక్యాన్సిలేషన్ గురించి అవగాహనా కార్యక్రమమును ఎన్నికల వ్యయనోడల్అధికారిణి విజయకుమారి నిర్వహించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయ రిజిస్టర్లను ఫలితాలు ప్రకటించిన 30 రోజులలో సమర్పించాలని జిల్లా సహకార అధికారిణి, అసెంబ్లీ ఎన్నికల జిల్లా వ్యయ నోడల్ అధికారిణి విజయకుమారి అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన



అభ్యర్థుల ప్రతినిధులతో జిల్లా సహకార అధికారిణి ఎన్నికల వ్యయ వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయ వివరాలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల అభ్యర్థుల బ్యాంకు ఖాతా స్టేట్మెంట్ మేనేజర్ సర్టిఫై చేసి, అభ్యర్థి సంతకం చేయాలని , వోచర్ల పై తప్పనిసరిగా పోటి చేసిన అభ్యర్థి లేదా వారి ఏజెంట్ సంతకం చేయాల్సి ఉంటుందని, ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదు చేసిన ఏ, బి, సి రిజిస్టర్లలో ప్రతి పేజీపై తప్పనిసరిగా అభ్యర్థి సంతకం ఉండాలని అన్నారు. డిసెంబర్ 29న అబ్జర్వర్ సమక్షం లో అభ్యర్థి ఖర్చుల వివరాలు రీకన్సిలేషన్ ఉంటుందని, దీనికి పూర్తి వివరాలతో అభ్యర్థుల ప్రతినిధులు హాజరుకావాలని, రీకన్సిలేషన్ పై అభ్యంతరాలను రాత పూర్వకంగా అందించాలని ఆమె తెలిపారు. జనవరి 2 లోపు పూర్తిస్థాయిలో అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలు ,అఫిడవిట్ ను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ ఉప సంచాలకులు హుస్సేన్ నాయక్, అసిస్టెంట్ ఎక్స్ పెండిచరు అబ్జర్వర్లు, అకౌంట్స్ అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



ఖమ్మం (సూర్య బ్యూరో) శ్రీ చైతన్య పాఠశాల యందు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పునస్కరించుకొని గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ చక్కగా మ్యాథ్స్ ప్రాజెక్టను, వర్కింగ్ ప్రాజెక్టులను చక్కగా చేసి వాటి గురించి వివరించారు. శ్రీనివాస్ రామానుజన్ నెంబర్ 1729 విశిష్టతను, గణిత శాస్త్రములో ఆయన కృషిని క్లుప్తంగా ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు,రంగవల్లులు, మ్యాథ్స్ క్విజ్ పోటీలు 1729 అనే నెంబర్ ను ఫార్మేషన్ విద్యార్థులతో నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. అందరిని ఉత్సాహపరిచేల ఈ ప్రోగ్రాంను నిర్వహించుకున్నాం . కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ , కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి,డీన్ రాము, ఇన్చార్జి సుకన్య,ఉపాధ్యాయ బృందం మానస ,రేఖ,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

**విద్యలో ప్రతిభ, క్రీడల్లో ఆదరణ కరువు**
**ఇది సరస్వతి నిలయం పరిస్థితి**
**సౌకర్యాల కల్పనపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలని వేడుకోలు**



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలతో కునారిల్లుతోంది. కళాశాలను 2001 లో మూడు గదులతో ప్రారంభించారు. ఆ తరువాత 2006లో అదనంగా 6 గదులను, 2018లో 7 గదులను నిర్మించారు. కోట్లాది రూపాయల నిధుల కేటాయింపులతో కళాశాలను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికి దశాబ్దాల తరబడి సమస్యలు మాత్రం విద్యార్థులను వెంటాడుతూనే ఉన్నాయి. ఒకవైపు సమస్యలను భరిస్తూ మరోవైపు విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ప్రతిభను చాటి కళాశాలకు మంచి పేరు తీసుకొస్తున్నారు. తాము చదువుతున్న సరస్వతి నిలయంలో సమస్యలను పరిష్కరించాలని తమకు తోడ్పాటును అందించాలని వేడుకుంటున్నారు. కళాశాలలో ప్రధాన ప్రహరి లేకపోవడంతో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది. యాచకులకు నిలయంగా మారటంతో పాటు రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు వేదికైంది. మొత్తం 180 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 16 మంది అధ్యాపకులు పని చేస్తున్నారు. స్వీపర్లు, అటెండర్లు లేక పోవడంతో అధ్యాపకులు పారిశుధ్య పనులవిషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పీడీ పోస్టు ఖాళీగా ఉండటంతో క్రీడలకు ఆదరణ లేదు.

పాత కళాశాల భవనం శిదిలావస్థకు చేరుకోవడంతో వర్షం వస్తే తరగతి గదుల్లో శ్లాబు నుంచి నీరు దిగుతుంది. తరగతి గదులల్లో ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతినడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. బాలుర మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేదు. దీనికి తోడు అవి కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో అవి వినియోగంలో లేవు.

మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. పాత భవనంకు సంబందించి విద్యుత్ సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది.

చదువుల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు

2022లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో బోనకల్ కళాశాల విద్యార్థి గూడ నీలిమ ఎంపీసీలో 465 మార్కులు సాధించి ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ప్రదమ ర్యాంకు సాధించింది. 2023లో వి. నిఖిల్ అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాస్థాయిలో కళాశాల టాపర్ గా నిలిచాడు. నీలిమ ప్రతిభా పురస్కార్ కు ఎంపికైంది. ఇలా పలువురు విద్యార్థులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటుతున్నారు. చదువుల్లో రాణిస్తున్న తమకు కళాశాలలో సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతులను కల్పించాలని కోరుతున్నారు.

# గీతా జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

గీతా జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ కేటగిరీలలో ఆటల పోటీలను శనివారం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు'గీతా శ్లోకం–భావం–స్వీయ వ్యాఖ్యానం'అంశంపై వ్యాస రచన,మూడు గంటలనుండి 'భగవద్గీత–ఆవశ్యకత' అంశంపై ఉపన్యాస పోటీలు అనంతరం బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. 18 సం,ల లోపు గల బాల,బాలికలు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులని సృజన నిర్వాహకులు వాసు,రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు.



# సింగరేణిలో ఘనంగా రామానుజన్ జయంతి..

**కస్తూర్బా గురుకులంలో గణిత మోడల్స్ ప్రదర్శన ..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

(సింగరేణి కారేపల్లిలో డిసెంబర్ 22) గణిత శాస్త్రవేత శ్రీనివాస అయ్యాంగార్ రామానుజన్ జయంతి(గణిత దినోత్సవం) ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బాగాంధీ విద్యాలయంలలో ఉత్సవాలను జరిపారు. రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థులు గణిత సంబంధిత మాడ్యూల్సను తయారు చేసి ప్రదర్శించారు. విద్యాలయంలో రంగువల్లులను తీర్చిదిద్దారు.కేక్ కట్ చేశారు. ప్రతిభ



చూపిన విద్యార్థులకు స్పెషల్ ఆఫీసర్ జీ.ర%ఝ%న్సీసౌజన్య అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అధ్వర్యంలో జరిగిన గణిత దినోత్సవంలో గణిత అధ్యాపకులు కర్రి లక్ష్మీనారాయణ ను సన్మానించారు. శ్రీనివాస రామానుజన్ ఆవిష్కరణలు, ఆయన ప్రపంచానికి పరిచయం చేసిన గణిత సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు మోహన్, జయప్రకాశ్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారధి, రమ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కఅష్ణవేణి పాషా, సుధీర్, సతీష్, కేజీబీవీ ఉపాధ్యాయులు సమీనా కౌసర్, సంధ్యారాణి, ఎస్డీ నూర్జహాన్, సీహెచ్.ర%ఝ%న్సీ, జీ.కృష్ణవేణి, ఎం.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# లే- అవుట్ ల అనుమతులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి





### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో) లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించి, ఖమ్మం నగరపాలక సంస్థ, వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపాలిటీలు, సుడా పరిధిలో లే-అవుట్ల ఆమోదం కొరకై అందిన (23) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపల్ కమీషనర్లు సుజాత, రమాదేవి, కరుణాకర్ రెడ్డి, తహాశీల్దార్లు, ఇర్రిగేషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి మన్ననలు పొందాలి

### బి.పి.ఎల్ కేటగిరీ వారికి రాయితీ విధానంలో సేవలందించాలి.

### - శ్రీ దర్శన హాస్పిటల్ ను ప్రారంభించిన.. డిప్యూటి సీఎం సతీమణి మల్లు నందిని...

-పూజా కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి వారి మన్ననలు పొందాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం డి.సి.సి బి.చైర్మెన్ కూరాకుల నాగభూషణం అన్నారు.. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని మయూరి సెంటర్ వద్ద గల నూతన శ్రీ దర్శన హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు... అనుభవం ఉన్న డాక్టర్ రాకేష్..నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించివారి మన్ననలు పొందాలని వారుసూచించారు.అనంతరం శ్రీదర్శన హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూనే... బి పిఎల్ కేటగిరిలో ఉన్నవారికి రాయితీ విధానంలో కూడా వైద్యసేవలను అందిస్తూ అన్ని జిల్లాల ప్రజల మన్ననలు పొందేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు... డాక్టర్ రాకేష్ ఉషశ్రీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, సాదురమేష్ రెడ్డి, జలగం రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ ముస్లింమైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కనకమెడల సత్యనారాయణ, శ్రీదర్శన హాస్పిటల్ యాజమాన్యం.గౌని రాంపండు, గౌని వెంకటరమణ, చింతలచెరువు వీరస్వామి యాదవ్, లక్ష్మీ యాదవ్, ఖమ్మం నగర బీసీ సెల్ నాయకులు తోడేటి లింగరాజు యాదవ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# మా భుములను అక్రమించి దౌర్జన్యం చేస్తుండ్రు...



**అఖిల పక్షం ఆధ్వర్యంలో బాధితుల సమావేశం..**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 22)పేద కుటుంబలమైన మా భూములను పలుకుబడితో అక్రమించి మాపై దౌర్జన్యం చేస్తున్నారని,తమకు న్యాయం చేయాలని సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి, లావుడ్యాతండా,ఆల్యాతండా కు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉసిరికాయలపల్లి రెవిన్యూ పరిధిలోని ఇటీవల వివాద స్పందంగా ఉన్న భూములను అఖిల పక్షనాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈసందర్బంగా ఆఖిల పక్షం సమక్షంలో బాధిత రైతులు విలేకరులతో మాట్లాడుతూ ఉసిరికాయలపల్లికి చెందిన పచ్చిపాల భద్రయ్య, బోడు దేవి, పచ్చిపాల రాములు, లావుడ్యాతండాకు చెందిన భూక్యా తారాచంద్, అలియాతండాకు చెందిన దారావత్ కమిలి లకు చెందిన 9.22 ఎకరాలు అక్రమణకు గురైందని వారు తెలిపారు.గత ప్రభుత్వంలో ఉన్నత హెూదాలో ఉన్న వ్యక్తి అధికారుల అండతో సర్వే నెంబర్లుకు బై నెంబర్లు వేసి తమ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. రెవిన్యూ అధికారులు సమగ్ర సర్వే జరిపి తమకు న్యాయం చేయాలని వారు గోడువెల్ల బోసుకున్నారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్, సోసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, దారావత్ భద్రునాయక్, బీఆర్ఎస్ నాయకులు బోడ రవి, పచ్చిపాల వెంకట్, జాలా సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ మాట్లాడుతూ..

శ్రీనివాస రామానుజన్ ఒక తెలివైన భారత గణిత మేధావని,గణిత రంగానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు గుర్తు చేశారు.అనంతరం రామానుజన్ సంఖ్యగా పిలవబడే 1729 ఆకారంలో కూర్చుని పిల్లలు రామానుజన్ కి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రపాణి,ఉపాధ్యాయులు బేతిని నరసింహారావు, కంకటి వెంకటేశ్వరావు,కుమారి,భాగ్యాలక్ష్మి వెంకటేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ లో “టాలెంట్ ఒడిస్సి” సంబరాలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రిన్సిపల్ సినియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష



ఖమ్మం, సూర్య, (మేజర్, న్యూస్) స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో “టాలెంట్ ఒడిస్సి”ను ఘనంగా నిర్వహించినారు. విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శిస్తూ వివిధ రకాల నమూనాలను, ప్రాజెక్టులను చూపరులను అబ్బురపరిచేలా తయారుచేసారు. చిన్న వయసులోనే ఎంతో విజ్ఞానముతో వారు ప్రదర్శించిన ప్రతిభను అనేక మంది కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రిన్సిపల్ సినియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాషా, పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రిన్సిపల్ సినియర్ జడ్జి అబ్దుల్ జావీద్ పాష మాట్లాడుతూ సమాజానికి పిల్లలు చాలా ముఖ్యమని పంచేంద్రియాల నుండి గ్రహించే విజ్ఞానము మరిచిపోమని మనిషి విజయాన్ని సాధించడానికి కావల్సిన విషయాలను వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు ఆటలు ఆడితే ఆనందం దానితో ఆరోగ్యం, దానితో అంకితభావం దానితో అభివృద్ధి చెంది మంచి స్థితిని చేరుకొని తల్లిదండ్రులను సమాజంలోని ప్రజలను ఆదరించాలని చెప్పిన మాటలు విద్యార్థులలో ప్రేరణను కలిగించినాయి. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసే విధంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న రెజొనెన్స్ యాజమాన్యాన్ని అభినందించి, పిల్లలలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వాటి ద్వారా విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్ను అందించడమే తమ పాఠశాల లక్ష్యం అని తెలిపారు వారిలో సృజన, స్ఫూర్తి కల్పించేందుకు పాఠశాలలో మ్యూజికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో మ్యూజిక్ జోన్ను, క్రీడా జోన్ను, ఆర్ట్ ద క్రాఫ్ట్ జోన్ను విశాలమైన క్రీడా ప్రాంగణమును ఇంకా అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలియజేసినారు. రెజొనెన్స్ టాలెంట్ ఒడిస్సిలో పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి గారు మాట్లాడుతూ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులను సైన్స్ ఈ టెక్నాలాజీలో నూతన ఆవిష్కరణలకు ఆలోచింపజేసేలా టాలెంట్ ఒడిస్సి చక్కని వేదికను అందించిదని తెలియజేస్తూ ఈ కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో.. గణితంలో పట్టు సాధించాలి



## -శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

## -స్కూల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

ప్రతీ విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని గణితంలో పట్టు సాధించాలని శ్రీనిధి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత బి.అంజన్ బాబు అన్నారు. డిసెంబర్ 22వ తేదీ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను సన్మానించారు అనంతరం స్కూలు విద్యార్థులకు మ్యాస్ ఎక్స్ ఫో నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా అంజన్ బాబు మాట్లాడుతూ, 20వ శతాబ్దంలో ప్రపంచ మేధావుల్లో ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా గుర్తింపు సాధించిన భారతీయుడిగా రామానుజన్ కు దక్కిందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిన్న వయస్సులోనే గణితంపై ప్రతిభ కనబరిచే వారని గుర్తుచేశారు. ప్రతీ విద్యార్థి రామానుజన్ స్ఫూర్తిగా కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. విద్యార్థులు గణితాన్ని చూసి భయపడకూడదని, ఫార్ములాలపై పట్టు సా?ధిస్తే కష్టతరమైన లెక్క అయినా సులువుగా చేయగలమన్నారు.ఈ కార్యక్రమ ంలో స్కూల్ డైరెక్టర్ చందు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్‌తో ఆర్టీసీకి భారీగా పెరిగిన ఆదాయం.. ఎలా అంటే?



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విజయం సాధించిన రెండో రోజు ఆరు గ్యారంటీల్లో రెండింటినీ అమలులోకి తీసుకు వచ్చింది. అందులో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ, ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంచారు. దీంతో మహిళలు రాష్ట్రమంతటా ఫ్రీగా ప్రయాణించవచ్చు అని అధికారులు తెలిపారు. అయితే వారం రోజుల పాటు ఏ ఐడీ చూపించకుండా మహిళలు ప్రయాణించారు. కానీ ఇటీవల ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఓ కీలక ప్రకటన చేశారు. బస్సుల్లో మహిళలు ఆధార్ లేదా ఏదైనా ఐడీ కార్డు చూపిస్తే కండక్టర్ జీరో టికెట్ జారీ చేస్తారని తెలిపారు.ఐడీ లేకపోతే డబ్బులు పెట్టి టికెట్ తీసుకోవాల్సిందేనని.. హెచ్చరించారు. తాజాగా, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ఆదాయం భారీగా పెరిగినట్లు సమాచారం. నిత్యం 13 లక్షల మేర ప్రయాణికులు జర్నీ చేస్తున్నారు. ఇందులో 90% శాతం మహిళలే కావడం గమనార్హం. అయితే దీని వల్ల ఆర్టీసికి నష్టం జరుగుతుందని జనాలు భావించారు. ఈ పథకంతో ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుందట. గతంలో 13 నుంచి 14 లక్షల ఆదాయం రాగా.. ఇప్పుడది 18-25 లక్షలకు పెరిగిందని సమాచారం. ఈ పథకం మొదలయ్యాక రోజులో 40 లక్షల ప్రయాణిస్తున్నారని తెలుస్తోంది. ఆర్టీసీ జీరో టికెట్ ద్వారా ప్రభుత్వానికి లెక్కలు పంపితే.. వారు దాని ఆధారంగా రీయింబర్స్ పే చేస్తుందట.

# నందిగామ మనోహర్‌ను పరామర్శించిన

## -మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్లాల్



**వైరాసూర్యమేజర్ న్యూస్:-** వైరాకు చెందిన బి ఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు నందిగామ మనోహర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ శుక్రవారం పరామర్శించారు ఎనిమిదవ వార్డు బ్రాహ్మణపల్లి లోని ఆయన నివాసం వద్దకు నాయకులు కార్యకర్తలు కలిసి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఆయన వెంట వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరావు వైరా పట్టణ అధ్యక్షులు మద్దేల రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ సభ్యులు కట్ట కృష్ణర్జునరావు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా విశ్వేశ్వరరావు, మాది నేని దుర్గాప్రసాద్ ,కొత్త వెంకటేశ్వరావు, భూమాత కృష్ణమూర్తి,మరికంటి శివ ,వజినేపల్లి చక్రవర్తి ,కొణతాలపల్లి సుబ్బారావు,అదురి ప్రేమ్ కుమార్, నూకల ప్రసాద్, నూకల వాసు యండ్రపుడి శంకర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, ముల దుర్గా,వల్లేపు రాము,పాములు వెంకటేశ్వర్లు ,బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్,యండ్రతి గోపాలరావు,దాసరి శ్రీనివాస్ రావు, ఉన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి మండలం కేంద్రంలో గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి.మొదట పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఎర్షాద్ అహ్మద్, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించాలంటే గణితం అనేది పునాది లాంటిదని, అలానే గణితాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకుంటూ దానిలోని మెలకువలు తెలుసుకొని నైపుణ్యం సాధించాలని సూచించారు. విద్యార్థులచే ప్రదర్శింపబడిన గణిత నమోనాలను ఎంతో ఆకర్షించాయని విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాఠశాల ఇంచార్జ్ పాపారావు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏన్కూరు గురుకుల పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం..



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్):**

ఏన్కూర్ గురుకుల పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏన్కూరు తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు గురుకుల పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు, శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్? చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గణిత శాస్త్ర ప్రతిభను ప్రపంచానికి తెలియజేసిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. శ్రీనివాస రామానుజన్?గణితంలో అసాధారణ మేధాసంపత్తి కలవాడని, గణితశాస్త్రంలో రామానుజన్ ప్రపంచ ప్రసిద్ధి చెందాడన్నారు.ఆయన సంఖ్యా వాదానికి చెందిన పరిశోధనలు ఎంతో ప్రాముఖ్యత కలవని అన్నారు. ఎమ్మార్వో శేషగిరి రావు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్?ను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో బాగా రాణించాలని అన్నారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విజేతులకు ఎమ్మార్వో, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గణిత ఉపాధ్యాయులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ స్వప్న, గణిత ఉపాధ్యాయులు సునీల్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వికసిత్ భారత సంకల్ప యాత్ర గురించి అవగాహన



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్:**

వికసిత్ భారత సంకల్ప యాత్రపై మండలంలోని ముష్టికుంట రైతువేదికలో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ అశోక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. వివిధ పథకాలకు కొత్త లబ్ధిదారులను ఎన్ రోల్ చేయడమే ప్రధాన లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పక్కా ఇండ్లు ప్రతి ఇంటికి కులాయి తాగునీరు ఇతర పథకాలను పేద ప్రజలు ఉపయోగించుకొనుటకు వీడియో సందేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు వివిధ శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రయోజనం పొందు పథకాలను, మంజూరు చేసిన పథకాల వివరాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య అధికారి డా. స్రవంతి, వ్యవసాయ శాఖ అధికారి సర్వశుద్ధి సరిత, సిడిపిఓ శారదా శాంతి, ఎంపీఓ వ్యాకరణం వెంకట శాస్త్రి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేగళ్ల నాగసత్యవతి, ఏపీజీవీబీ మేనేజర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నున్నా లక్ష్మీదేవిపార్థివ దేహానికి నివాళులర్పించిన... ఆళ్లకుంట



**కల్లూరు డిసెంబర్22(సూర్య న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ మాతృమూర్తి శ్రీమతి నున్నా లక్ష్మీదేవి గురువారం మరణించారు. ఆమె పార్థివ దేహానికి సందర్శించి నివాళులర్పించిన కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్లకుంట నరసిం హారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కట్ట గోపాలరావు, యాదవ సంఘం జిల్లా నాయకులు ఎనుముల రాము యాదవ్ ,ఎర్ర బోయినపల్లి నాయకులు నల్లగట్ల పుల్లయ్య.

# గణితానికి ఘన సన్మానం




ఈరోజు డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు జరిగిన కార్యక్రమాల్లో ప్రైమరీ ఫౌండేషన్ ఇంపాక్ట్ విభాగాల విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అంతేగాక గత నాలుగు రోజులుగా పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవానికి సంబంధించి వ్యాసరచన ఉపన్యాసాలు వైజ్ఞానిక ప్రదర్శన మొదలైన అంశాల్లో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు అంతేకాక గణిత శాస్త్రంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్విజ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని గణిత శాస్త్ర ఉపాధ్యాయ ఉపాధ్యాయుల ందరికీ సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం జీవితకాలం అన్ని రంగాలలో అన్ని సందర్భాలలో ఎంతో ఉపయోగకరమైనదని గణితాన్ని నేర్చుకోవడం ద్వారా భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రము మరియు ఇతర శాస్త్రాలన్నీ కూడా ఎంతో సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రం సర్వశాస్త్రాలకు తల్లి వంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాస ంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**-పోటీలలో విజేత ప్రథమ స్థానం సాధించిన ఖమ్మం జట్టు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండలం లోని బోదులబండ లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోటీలకు జిల్లా నలుమూలల నుంచి విశేష స్పందన లభించింది. నువ్వా.. నేనా అన్నట్లుగా సాగిన పోరులో ఖమ్మం జట్టు విజేత గా నిలిచింది. బోదులబండ జట్టు ద్వితీయ స్థానం,గోల్ండా జట్టు తృతీయ స్థానం ను దక్కించుకున్నాయి. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం ను ఆ పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతాలలో యువత ను ప్రోత్సాహించేందుకు నమో కబడ్డీ పేరుతో కబడ్డీ పోటీలను -నిర్వహించినట్లు తెలిపారు. యువకుల మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యకుడు చావా కిరణ్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, సయ్యద్ మోహినుద్దీన్,సీతారాములు,కే ఉపేందర్,మల్లేష్, వినోద్ కాసాని ఉదయ్,అనిల్,గోపి సురేష్,రామకృష్ణ,వేణు,సాయి పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహణ

## -పరిశుద్ధులదే పరలోక రాజ్యం,అందుకోసం నిరీక్షణతో నిలవాలి

## -పాస్టర్ వడ్లమూడి డేవిడ్ రాజు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో మల్లెబోయిన ఉపేం దర్ ఇంటి వద్ద స్థానిక సంఘ కాపరి పాస్టర్.శాలేంరాజు ఆధ్వర ్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి న పాస్టర్ వడ్లమూడి డేవిడ్ రాజ్ వాక్య సందేశాన్ని అందిస్తూ పరలోక రాజ్యంలో చేరాలంటే పరిశుద్ధులుగా బ్రతకాలని కోరారు. అందుకోసం నిరీక్షణతో నిలవాలని చెప్పారు. ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని వెల్లడించారు. క్రీస్తు జన్మదినము లోకానికి పర్వదినం అని చెప్పారు. ఏసుక్రీస్తు రాకను వివరిస్తు ప్రభువును కీర్తిస్తూ పాడిన ఆరాధన పాటాలు ఎంతగానో అలరించాయి. గ్రామంలోని ప్రజలు అంతా పాడి పంటలు తో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిం చారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రార్థన లు చేశారు అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో భైరవునిపల్లి ఎంపిటిసి మరికంటి ఉమారాణి,సంఘ సభ్యులు,సంఘం విశ్వాసాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**-బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనివాస్ యాదవ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా 9.6 కోట్ల మహిళలకు పొగచూరిన కట్టెల పొయ్యి నుంచి విముక్తి కోసం ఎల్పీజీ కనెక్షన్లు జారీ గ్యాస్ సిలిండర్. స్టవ్ లు పంపిణీ. అడగకుండానే మన కష్టాలు తీర్చే ప్రధానమంత్రి పేదలకు ఉజ్వల పథకం. మీకు అందుబాటులో ఉన్నటు వంటి గ్యాస్ ఏజెన్సీ దగ్గరకు వెళ్లి రేషన్ కార్డు.ఆధార్ కార్డు. బ్యాంక్ అకౌంట్. జిరాక్స్ ఇస్తే గ్యాస్ ఏజెన్సీ వారు తనిఖీ చేసి అర్హులైన నిరుపేదలకు 15 రోజుల్లో ఉచిత గ్యాస్ అందించడం జరుగుతుంది. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ కోరారు

# మాలల పోరాటయోధుడు పివి రావు

**-ఘనంగా పివి రావు18వ వర్ధంతి**

**-నివాళులు అర్పించిన మాల మహానాడు నాయకులు**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 22 ఖమ్మం నగరం స్వర్గీయ పివి రావు 18వ వర్ధంతిని పురస్కరిం చుకొని ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ లో మాల మానాడు కార్యాలయంలో కీర్తిశేషులు స్వర్గీయ పివి రావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్, మెట్టు వెంకటేశ్వర్లు రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ రామారావు, గండమాల ఉపేందర్, నూకమల భరత్, ఎన్. శ్రీను, తెలగమల్ల శ్రీను, జాగటి వెంకటేశ్వర్లు, నరసింహారావు నాయక్, సురేష్, జనకపిల్లి వెంకటేశ్వర్లు, గుంతెటి వీరభద్రం తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# కాంగ్రెస్ పార్టీ 138వ వార్షికోత్సవం కోసం విరాళంగా అందించిన షేక్ బాజీ



**కల్లూరుడిసెంబర్22(సూర్య న్యూస్):**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొనిక ల్లూరు పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులుఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ప్ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ తన వంతు కర్తవ్యంగా పార్టీ బలోపేతం కోసం 1380 రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా షేక్ బాజీ మాట్లాడు తూ 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలు ,నాయకులు, అభిమానుల నుంచి విరాళాలు సేకరిస్తున్నా నేపథ్యంలో తన వంతుగా 1380 రూపాయల సహాయాన్ని పార్టీకి అందించటం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## రాజకీయ లబ్ధికి ఎస్సీ వర్గీకరణ

## కారేపల్లిలో ఘనంగా పీవీరావు జయంతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 22) మండలంలోని రాజకీయ లబ్ధికి కొందరు ఎస్సీ వర్గీకరణ జపం చేస్తున్నారని మాలమహానాడు జిల్లా నాయకులు తలారి చంద్రప్రకాశ్ విమర్శించారు.సింగరేణిలో శుక్రవారం మలమహానాడు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల విశేశ్వర్‌రావు(పీవీరావు)17వ వర్ధంతిని మాలమహానాడు మండల కన్వీనర్ మైప పీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. సంఘం జెండాను మండల అధ్యక్షలు సోమందుల రాములు ఎగరవేశారు. పీవీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈసందర్బంగా జరిగిన సభలో తలారి చంద్రప్రకాశ్ మాట్లాడుతూ ఎస్సీ విభజనను ఐక్యంగా తిప్పికొడదామన్నారు.ఈకార్యక్రమంలో సంఘ నాయకులు బగిళ్ల వెంకటేశ్వర్లు, సోమందలు వెంకటేశ్వర్లు,సోమందుల నాగరాజు,చెవుల చందు, గుంజా రత్తయ్య, తొగర రమేష్, పప్పుల నిర్మల,బిందె రమేష్,తలారి అనిల్,పొక్కిల యుగుంధర్,తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతుడి ఆచూకీలభ్యం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ శివారు బుగ్గ వాగు దగ్గర వ్యవసాయ బావిలో మూడు రోజుల క్రితం గుర్తుతెలియని శవంలభ్యం కాగా. కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ అట్టి శవాన్ని పంచనామా నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచగా ఈరోజు అతని మృతదేహాన్ని అతని బంధువులు అయినా మృతుని భార్య సుఖియా యాదవ్. ధన్వార్ గ్రామం బాలానౌట్ జిల్లా. మధ్యప్రదేశ్ రాష్ట్ర వాసిగా గుర్తించినారు. తన భర్త సాన్ సింగ్ గత నాలుగు రోజుల క్రితం మిర్చి తోట ఏరిటకు తమ గ్రామస్తులతో కలిసి రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామం వచ్చి అక్కడ నుండి మద్యం మత్తులో దారి మర్చిపోయి చాలా దూరం నడిచి వెళ్లి చీకట్లో దారి కనపడక ప్రమాదవశాత్తు బావిలో పడినాడు. ఈరోజు కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వారి భార్య బంధువుల సమక్షంలో శవానికి పంచనామ నిర్వహించి మృతుడు భార్యకు మృతదేహాన్ని అందజేశారు

## నిరుపేద ముస్లింకి ఆర్థిక సహాయం

కల్లూరు డిసెంబరు 22 (సూర్య న్యూస్):



మండల కేంద్రంలోని రాధాకృష్ణ మూర్తి రోడ్డు నందు నివసిస్తున్న హెూంగార్డు ఎం డి రహీం (55) గత మూడు నెలల క్రితం అనారోగ్యానికి గురై గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ గుండెకు స్టంట్‌లు వేయించు కోవడం జరిగింది. అనారోగ్యం కార ణంగా విధులకు కూడా పోలేక ఆర్థిక ఇబ్బందులతో కనీసం మందులు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నాడని తెలుసుకున్న కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ పట్టణంలోని రాధాకృష్ణమూర్తి హాస్పటల్ లో వైద్యం చేయించుకుంటున్న రహీమ్ ను కలుసుకొని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మందులు వేసుకొని ఆరోగ్యం కుదుటపడేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రహీం ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మద్దిబోయిన నాగరాజు, శ్యాముల్లా, మజ్జు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా విత్తే విధానంతో అధిక దిగుబడులు

### -వ్యవసాయ సహాయ సంచాలకులు(కూసుమంచి)ఎస్.విజయచంద్ర

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
నేరుగా వరి విత్తే విధానం వలన రైతులు అధిక దిగుబడులు సాధిస్తారని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో విధానం పై రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ఈ విధానంలో ఖర్చు తగ్గి, దిగుబడి సాధించవచ్చునని అన్నారు. పంట కాలం తక్కువగా ఉంటుందని అన్నారు. తడి, పొడి పద్దతులను సాగు చేసుకోవచ్చునని అన్నారు. యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు. వివిధ పంటల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మోతాదు కు మించి ఎరువులు వాడవద్దని సూచించారు. ఆరుతడి పంటలు సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయాధికారి దేశబోయిన అరుణకుమారి, వ్యవసాయ విస్తరణాధికారులు దుర్గాభవాని.అవినాష్:



శిరీష శశిరేఖ.సాయి నిఖిల రామకృష్ణ, అరవింద్,ఉదయ్,సోసైటీ డైరెక్టర్లు మైసా శంకర్,మన్నె కృష్ణారావు,రైతు ప్రతినిధులు గరిడేపల్లి రామారావు,బండారుపల్లి వెంకటేశ్వర్లు,పావులూరి వెంకటేశ్వరరావు ,భాజా నాగేశ్వరరావు, తన్నీరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపివి అన్ని అప్రజాస్వామిక విధానాలే

### -146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం
### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
### -ఇండియా కూటమి సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)
బిజెపి అవలంబిస్తున్న విధానాలు అన్ని అప్రజాస్వామిక విధానాలే, ప్రజాస్వామిక మనుగడకు మోడీని గద్దె దింపాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఇండియా కూటమి ఎంపీలను అప్రజాస్వామికంగా సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి సభ్యులతో కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...పార్లమెంటుపై అగంతకులు చేసిన దాడి పట్ల సభలో చర్చించాలని అడిగిన ఇండియా కూటమి పార్లమెంటు సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెన్షన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.భారత పార్లమెంటు పైన దాడి అంటే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన జరిగిన దాడిగా భావించాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి దేవాలయంగా భావించే పార్లమెంటుపై జరిగిన దాడిపై ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభలో సభ్యులు అడిగిన దానికి సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన సభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం ఇండియా కూటమి సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంత రావు మాట్లాడుతూ ఇండియా కూటమి మోదీ అప్రజాస్వామిక విధానాలపై పోరాడుతుందని అన్నారు.ఇదిప్రజాస్వామ్యం కోసం పోరాటం అన్నారు.సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంటు లో146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.ఆమ్‌ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు మాట్లాడుతూ మోదీ హిట్లర్ కంటే




దారుణమైన పాసిస్టు విదానాలు అనుసరిస్తున్నారని ఇండియా కూటమి ఐక్యంగా నిలిచి మోదీతో పాటు ఆయన విదానాలు ఓడించాలని అనాన్నరు.సిపిఐ యంల్ (ప్రజాపందా) జిల్లా నాయకులు గొకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలి అంటే మోదీని ఓడించాలని అన్నారు.మాజీయంయల్సీ పొట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ.ఎన్. టి.యు.సి.అద్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా కిసాన్, మైనారిటీ,%బాజ% సెల్, సేవాదళ్ ,అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, గౌస్,కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, భారతి చంద్రం,చావా నారాయణ, రావూరి సైదుబాబు, మందడపు మనోహర్ , దొడ్డా నగేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూల్ హెూమ్ ప్రసాద్, రషీద్,మిక్కిలినేని నరేందర్ , వక్కలగడ్డ సోమచంద్రశేఖర్,బాణాల లక్ష్మణ్, , నరాల నరేష్,రజి, సిపిఎం నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, మీరా , సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ప్రజాపందా నాయకులు ఆవుల అశోక్, మంగతాయారు,ఆప్ నాయకులు స్వర్ణ సుబ్బారావు, గంధం పుల్లయ్య, పసుమర్తి శ్రీనివాస్, గడ్డం వెంకటయ్య, నుకారపు వేంకటేశ్వర్లు,మహమూద్, వాసిం , ముజాహిద్దీన్, గద్దికొప్పుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## యండ్రపుడి రామచందర్ రావు"దశ దిన"కార్యక్రమానికి హాజరైన

### -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

వైరాసూర్యమేజర్ న్యూస్:
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం లో వైరా పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండ్రపుడి రామచందర్ రావు దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసే ఘనముగా నివాళలర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ .అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, యూత్



కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్, నూకల ప్రసాద్, యండ్రపుడి శంకర్, తదితరులు నివాళులు అర్పించారు.

# ఎంపీల సస్పెన్షన్ రాజ్యాంగ విరుద్ధమైన చర్య

**– ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి ప్రభుత్వం**
**–సస్పెన్షన్ ఎత్తివేసి దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి**
**– ప్రతిపక్ష పార్టీల జిల్లా నేతలు**
**– సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన**







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంటులో 146 మంది ఎంపిలను ఊకుమ్మడిగా సస్పెండ్ చేయడం బిజెపి నిరంకుశ పాలనకు నిదర్శనమని, ప్రశ్నించే గొంతుకలు చట్టసభనుంచి వెలివేసి హిట్లర్ తరహా పాలనను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతోటి పాల్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చల రంగయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకలు కందగట్ల సురేందర్ అన్నారు. 146 మంది ఎంపిలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ వామపక్షాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ సెంటరులో అమరవీరుల స్తూపం వద్ద ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించే విదంగా ఎంపిలను సస్పెండ్ చేసిందని విమర్శించారు. పార్లమెంటుపై దాడి చేసేందుకు పాసులు జారీచేసి ఎంపీని పార్లమెంటులో ఉంచి, ఈ చర్యలను ప్రశ్నించిన ఎంపిలను బయటకు గెంటివేయడమేంటని ప్రశ్నించారు. ఇండియా కూటమి ఐక్యతను జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం పరోక్ష దాడులను పూనుకుంటోందని ఆరోపించారు. మోడీ ఫాసిస్టు పాలనను, అప్రజాస్వామిక, మతోన్మాద పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పాలన ఈ దేశానికి అవసరమని, రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్డీయే కూటమికి చరమగీతంపాడాలని, ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేసి, దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. అనంతరం అమరవీరుల స్తూపం నుంచి మధువన్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, సిపిఎం జిల్లా నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, లక్ష్మి, స్వామి, వీరభద్రం, వీరన్న, ప్రజాపంథా, న్యూ డిమోక్రసీ పార్టీల జిల్లా నాయకులు మాచర్ల సత్యం, మల్లికార్జున్, బానోత్ కిషన్, భూక్యా రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టాలి




**–డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో, ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతున్నదని, కాంగ్రెస్, మిత్రపక్షాల కార్యకర్తలు, ప్రజలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండకట్టాలని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ లో 146 మంది ఇండియా కూటమి ఎంపీ లను అప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పాల్వంచలో శుక్రవారం కాంగ్రెస్, సిపిఐ, తెలుగుదేశం కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కేంద్రం నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం కారణంగా దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం పెరుగుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిదున్నర సంవత్సరాల పరిపాలనలో అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి తగీన బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ తోడ్పాటుతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయటం తధ్యమని అన్నారు. ఇందుకు కూటమిలోని అన్ని పార్టీలు, కార్యకర్తలు, ప్రజలు కలిసికట్టు ప్రచారం చేసి, ప్రధాని మోడీని గద్దె దించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, ఐఎన్ టియూసి నాయకులు ఎస్ ఏ జలీల్, తెలుగుదేశం నాయకులు కనగాల అనంతరాములు, వి వి రత్నాకర్, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, బద్ది కిషోర్, అయిత గంగాధర్, భట్టు మురళి, కందుకూరి రాము, దారా చిరంజీవి, చాంద్ పాషా, కొమర్రాజు విజయ్, రాంబాబు, భట్టు వీరు నాయక్, హెచ్ మధు, భట్టు గిరిప్రసాద్, బాదార్ల జోషి, పులి సత్యనారాయణ, రాంబాబు, ఉండేటి శాంతి వర్ధన్, వజ్జల రాము, గంధం నర్సింహారావు, కోండం పుల్లయ్య, ఎర్రంశెట్టి మధు, ధర్మసూత్ ఉపేంద్ర, డిష్ నాగేశ్వరరావు, పిటేటి నరేష్, బిఎన్ చారి, వానపాకుల రాంబాబు, రవూఫ్, కట్ట సోమయ్య, బాలాజీ నాయుడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో జాతీయ గణిత దినోత్సవ ఉత్సవాలు





లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలలో భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గత ఐదు రోజుల ఉత్సవములో పలు రకాల గణిత ప్రక్రియలతో కోలాహలంగా త్రివేణి ప్రాంగణమంతా ముస్తాబైంది. నూతన ఆవిష్కరణలతో ఆవిష్కృతమైంది. నవతరానికి యువ మేధ సంపన్నులు విద్యార్థిని, విద్యార్థులని డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

# రోశయ్య చౌదరికి ఎన్టీఆర్ పురస్కారం- సన్మానం





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – సుబ్బరాజు నాట్యకళాపరిషత్తు(అశ్వంఅవార్డ్స్) తిరుపతి 60వ వార్షికోత్సవముపురస్కరించుకొని హౌతిరుపతి మహతి ఆడిటోరియంలో ఈ నెల 18వ తేదీ నుండి 22 వరకు నిర్వహించుచున్న సాంఘిక,పౌరాణిక నాటకపోటీలలో మన పాల్వంచపట్టణమునకు చెందిన ప్రముఖరంగస్థలనటులు శ్రీ పాకాలపాటి రోశయ్యచౌదరికి ఆ కలియుగవైకుంఠుని సన్నిధిలో నటరత్న ఎన్ .టి. ఆర్ పురస్కారము, అశ్వం అవార్డ్ తో హౌపాటు ఘన సన్మానం జరిగింది.గత 40 సంవత్సరాలుగా రంగస్థలానికి రోశయ్యచౌదరి చేసిన సేవలకు గాను హౌఈ పురస్కారం లభించింది,ఇటీవలశ్రీశ్రీ కళావేదిక హౌంతర్జాతీయ సంస్థ తాడేపల్లిగూడెంలో ఈ నెల 16,17 తేదీలలో నిర్వహించిన నిర్విరామ ప్రపంచ తెలుగు కళా ఉత్సవాలలో (వరల్డ్ రికార్డ్ )మహామంత్రి తిమ్మరసు నాటక ప్రదర్శనకుగాను నటవైభవ సామ్రాట్ బిరుదుతో హౌత్కరించింది. ఈ కార్యక్రమములో హౌ భూమనకరుణాకర్ రెడ్డి,మబ్బుసూర్యనారాయణరెడ్డి ,విజయకుమార్ ,నిర్వాహకులు శ్రీ కోనేటి సుబ్బరాజు ,తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .రోశయ్యచౌదరికి ఎన్ .టి.ఆర్ . పురస్కారము లభించినందుకుగాను పాలంచ కళాకారుసంఘం శ్రీపాదసత్యనారాయణ,సారయ్య షేక్ బాషా, పాతూరి రాంమోహనరెడ్డి ,షేక్ ఖాసిం,షేక్ మీరా,షేక్ మహబూబ్ , సి.హెచ్ గోవర్ధన్ ,మోహన్ , రాంబాబు తదితరులు హర్ష్యం వ్యక్తంజేస్తూ అభినందనలు తెలిపారు.

# పార్లమెంట్ లో ఎంపీలను సస్పెండ్ చేయడంపై నిరసన తెలిపిన సీపీఎం పార్టీ




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) – భారత పార్లమెంట్ లో భద్రతా వైఫల్యం వల్లే దుండగులు చొరబడి పొగ బాంబులు వదిలిన విషయంలో పార్లమెంట్ లో విపక్షాల ఎంపీ లు సమగ్ర దర్యాప్తు చేయాలని, దోషులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్న ఎంపిలను ప్రతీ రోజు సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ వామ పక్షాలు పిలుపు లో భాగంగా శుక్రవారం ఇల్లందు పెట్రో బంక్ ఎదురు గా సీపీఎం పార్టీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం, ప్రదర్శన జరిగింది. అనంతరం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తూ పార్లమెంట్ లో కూడా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమం లో మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, ఎం డీ అబ్బాస్, వాసం రాము, ఆర్ బీ జే రాజు,వరంగంటి రాజ మొగిలి,సత్యనారాయణ కోరి, కామ కోటేశ్వరరావు, వీరకృష్ణ, బండి అంజి, సుధీర్, సత్యనారాయణ వాసం తదితరులు పాల్గొన్నారు.

## సృజన ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

**–టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావత్ రమేష్ బాబు**



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – గురుకుల కళాశాల డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య పై సమగ్ర విచారణ జర్పించాలని టీ.యన్.యస్. ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కరీంనగర్ జిల్లా నగనూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బిఎస్సీ చదువుతున్న సృజన ఆత్మహాత పై విచారణ జర్పించాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రమేష్ బాబు మాట్లాడుతూ నగనూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో డిగ్రీ చదువుకుంటున్న సృజన రూమ్ లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అని, సృజన ఇంటికి వస్తానని తల్లీ తండ్రికి ఫోన్ చేసిన రాత్రి మరణించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. సృజన తండ్రి చేసిన పిర్యాదు పై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జర్పించాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, విద్యా శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను టీ.యన్.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం నుండి డిమాడ్ చేస్తున్నాం అని ఆ తెలిపారు. కొత్తగా ఎర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇవ్వాలని అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భద్రాచలంలో వారధి నిర్మాణ పనులను తక్షమే ప్రారంభించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం వద్ద రెండో వారధి నిర్మాణ పనులను తక్షమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారుల ఇంజినీరింగ్ విభాగం అధికారులతో వంతెన నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి మాసం వరకు వారధి నిర్మాణ పనులు పూర్తి చేయు విదంగా కార్యాచరణ తయారు చేయాలని చెప్పారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు అవసరమైన కూలీలలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంతెన పనులు పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అదేశించారని చెప్పారు. వారధి నిర్మాణ పనులకు ప్రత్యామ్నయంగా రెండు వైపుల అప్రోచ్ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయుటకు షెడ్యూల్ తయారు చేయాలని, షెడ్యూల్ ప్రకారం పనులు జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ యుగందర్, డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మోది ప్రభుత్వం పైన నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) –పార్లమెంటు సమావేశాలు నడుస్తున్న సమయంలో కొంతమంది ఆగంతకులు పార్లమెంటులో చొరబడిన సందర్భంగా పార్లమెంటు బందోబస్తును ప్రశ్నించినందుకు గాను ఇండియా కూటమికి చెందిన 145 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని మండల నాయకులు తెలిపారు. అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య,ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్గర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులను సస్పెండ్ చేయడం వల్ల తగిన మూల్యం చెల్లించుకుందని అదేవిధంగా పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ లను సస్పెండ్ చేయడం వల్ల భవిష్యత్లో బీజేపీ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ శారద,మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే ఖదీర్,సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,నాయకులు పొడియం అనిల్, సదర్లాల్, వలబోజు మురళీకృష్ణ, అంజిబాబు, మూసిన్, ఏఐటి యూసి రాజెష్,భూక్యా కాళిదాస్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రిస్మస్ కానుకలు పంపిణీ

అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్)–క్రిస్మస్ పర్వదినాన్ని పురష్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఫ్రభుత్వం క్రైస్తవ సోదరులకు ఏర్పాటుచేసిన క్రిస్మస్ కానుకలను నేడు(శనివారం) ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ నేడు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పర్యటనకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. అశ్వారావుపేటతో పాటు దమ్మపేట మండలాల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకలను క్రైస్తవ సోదరులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



## నేడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండల పర్యటన..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ నేడు మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపి శాస్త్రీ ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రభుత్వం అందించే కానుకల పంపిణీలో శనివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ప్రభుత్వ కానుకలను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ క్రమంలోనే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థులు గణిత నమూనాలను తయారు చేసుకొని వచ్చారు. పాఠశాల లో విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను ప్రదర్శనగా ఉంచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరావు, సి ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పిపిటి ఇంచార్జ్ శిరీష, విద్యార్డులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను జరిపిస్తున్న ఎలమందల వాసు వీణ

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) – మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ ఎలమందల వాసు వీణ శానిటేషన్ పనులను మున్సిపల్ సిబ్బందితో వార్డు లో కాలువలో పేరుకుపోయిన ఉన్న చెత్తను, సిల్ట్ ను మొత్తం తీసి వేయించారు. వార్డు మొత్తంతిరిగి ఎక్కడెక్కడ అపరిశుభ్రంగా ఉందో చూసి ప్రతిరోజు సిబ్బందితో శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఏపుగా పెరిగి రోడ్లకు అడ్డం వచ్చిన చెట్లను సైతం కొట్టి వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో 5వ వార్డు కౌన్సిలర్ యలమందల వీణ,ఎక్స్ కౌన్సిలర్ యలమందల వాసు, బస్తి పెద్దలు బి.రవి, టీ.కళ్యాణ్, వై.రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్సియం చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని రోమన్ కతోలిక్ మిషన్ చర్చి ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మర్కోడు జిన్నేలగూడెం పలు గ్రామాలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్మస్ క్యారల్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆళ్లపల్లి ఆర్సిఎం చర్చ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్ యాకోబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోమన్ కతోలిక మిషన్ ఆధ్వర్యంలో చర్చిలలో అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దడం జరగిందన్నారు గ్రామాలలో క్రైస్తవులు క్యారల్స్ కార్యక్రమాన్ని క్రిస్మస్ తాత జోజప్ప పరిశుద్ధ మరియమ్మ వేషధారణలతో గ్రామాల్లోని పురవీధుల గుండా యేసు క్రీస్తు జన్మదిన మహోత్సవాలను అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ సందర్భంగా విచారణలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దిన సేవా సభ డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ చాందల్, దామరిస్, స్వర్ణ, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కామల్ల రాంబాబు నాగేశ్వరరావు రామ్మూర్తి ఉపదేశులు కేసరి కిరణ్ నారాయణ, రాములు, మహిళా నాయకులు సులోచన, రుక్మిణి, సునీత, జయమ్మ, రాజీ, మంగ, రమణ, కుమారి, ఝాన్సీ, కళావతి, సుగుణ, కందే పద్మ, సుగుణ, ఏసుమని, యూత్ కమిటీ సభ్యులు బన్నీ, నవీన్, సంజయ్, సూరిబాబు, సిమ్సు, స్టాలిన్, సాయి, శివాజీ, జీవన్, మహేష్, శ్రీను, జోజి, చిన్ను, ఉదయ్ జీవన్, రాజు తదితరులు పాల్గొన్నారు

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – మనిషి జీవితానికి, గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉంది అని. అలాంటి గణిత దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త. రామానుజన్ ను సేవలను గుర్తు చేసుకుంటూ , గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా ఉండేలా విద్యార్థులు కృషి చేయాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రం పై నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన సేవలను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, గణిత ఉపాధ్యాయురాళ్ళు నసీమా, నస్రత్, కృష్ణ కుమారి, పాల్గొన్నారు.

# ముందస్తు లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

## – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం ప్రి (ముందస్తు) లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగ పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన క్రిమినల్ కేసులు, ఇ– పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు, టెలిఫోన్ కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# తల్లిని హత్య చేసిన కేసులో కుమారునికి జీవిత ఖైదు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – తల్లిని హత్య చేసిన కేసు లో కుమారునికి జీవితాఖైదు విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. 2020 డిసెంబర్ 26న భద్రాచలంకు చెందిన యర్రంశెట్టి వెంకట రత్నం నాయుడు తన పిర్యాదు లో తాను వ్యాపారనిమిత్తం షాపుకు వెళ్ళేటప్పుడు వచ్చేప్పుడు తన తల్లి పార్వతమ్మ (65)ను పలుకరించి వెళ్ళేవాడినని 2020 డిసెంబర్ 24న కుడా మాట్లాడి వెళ్లానని తెల్లవారి వచ్చి చూసేసరికి తన మంచం నుంచి క్రింద పడి చనిపోయి ఉందని ఎవరి పై అనుమానం లేదని అప్పటి భద్రాచలం టౌన్ ఎస్ఐ. వి.వెంకటేశ్వరరావు కు పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ లో చంపినట్లుగా రాగ, దర్యాప్తులో తన తమ్ముడు చంపినట్లుగా, తన తమ్ముడు యర్రంశెట్టి శ్రీనివాసరావు తన భార్య, కూతురి ముందు తన తల్లి పార్వతమ్మ ఇచ్చిన డబ్బులు అడిగిందుకు కక్ష పెంచుకొని, తల్లి ఇంటికి వెళ్ళి, చంపి బంగారు ఆభరణం, ప్రామిస్సరీ నోట్ తీసుకొని వెళ్ళాడని వాటిని రికవరీ చేసారని అప్పటి ఇన్స్పెక్టర్ టి. స్వామి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖాలు చేశారు. కోర్టు లో 19 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస రావు పై నేరం రుజువు అయినదని, కోర్ట్ లో జీవిత ఖైదు, రూ 6 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోసాని రాదా కృష్ణ మూర్తి నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ (పి. సి.)సుధీర్ బాబు లు సహకరించారు.

# 33వ వార్డు లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని కూలీ లైన్ ఏరియా 33వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోనేరు సత్యనారాయణ(చిన్ని) , పాస్టర్ పీటర్, పాస్టర్ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. అలాగే కరుణామయుడైన ఏసుప్రభు లోకరక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించాడని తెలిపారు. మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును కొనియాడారు. 33 వ వార్డు ప్రజలు ఉత్సాహంగా ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 33వ వార్డ్ కౌన్సిలర్ మమతా, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు, అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, అంబేద్కర్ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు అని అల్ఫోన్స, శ్రీను, సంతోష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గూగుల్ కృష్ణ, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీల బహిష్కరణ అమానుషం

## – నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పట్టణ, మండల, మహిళా నాయకులు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–భారత పార్లమెంట్ నుంచి 143 మంది పార్లమెంటు సభ్యులను బహిష్కరించినందుకు బిజెపి ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఇల్లందు కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జగదాంబ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పట్టణ అధ్యక్షులు డానియల్ , మండల అధ్యక్షులు పులి సైదులు తెలిపారు. జగదాంబ సెంటర్ లో పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు ల ఆధ్వర్యంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకురాలు మేదరి నిర్మల, ఇల్లందు కాంగ్రెస్ పట్టణ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా గ్రామాలలో ఉన్న వారికి అవగాహన కల్పించేందుకు తలపెట్టిన వికాసిత భారత సంకల్ప యాత్ర వాహనం శుక్రవారం మండలంలోని తావూరియా తండా , తడికలపూడి గ్రామాలలో పర్యటించి భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల పైన ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా సౌకర్యాలు అలాగే బ్యాంకు రుణాలు పంటలపై రుణాలు మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ ఆరోగ్యం విద్య వైద్యం తదితర కార్యక్రమాల మీద క్షుణ్ణంగా వీడియో ద్వారా మరియు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ రెడ్డి, స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస రామారావ్, ఆర్డిఓ ఫైనాన్షియల్ మేనేజర్ రాజాబాబు ,టేకులపల్లి ఎస్బిఐ మేనేజర్ అనిల్ కుమార్, నీలేష్ ఏపీఎం రవికుమార్ ,ఏపీవో శ్రీనివాస్ క్లస్టర్ సిసి శ్రీలత ,ఇల్లందు ట్రైబల్ ఆఫీసర్ రూపా దేవి, మెడికల్ ఆఫీసర్ దినేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతి ,హెల్త్ అసిస్టెంట్ రమేష్, హెల్త్ సూపర్వైజర్, విజయ ,ఏఎన్ఎం సైదా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# టిబిజికెఎస్ పోటీలో ఉంటుంది

**-ఎన్నికల్లో గెలిచి తీరుతుంది...**
**-సింగరేణిని కాపాడింది కేసీఆర్..**
**-హక్కులను సాధించింది టీబీజీకేఎస్**
**- యూనియన్ మారేందుకు అసత్య ప్రచారాలు**
**-బాణం గుర్తుపై ఓట్లేసి ద భారీ మెజారిటీతో గెలిపించాలి**
**-టిబిజికేస్ నాయకులు కూసన, కాపు కృష్ణ**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిబిజికెఎస్ పోటీలో ఉంటుందని, ఎన్నికల్లో గెలిచి తీరుతుందని టిబిజికేస్ రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, 11 మెన్ మెంబర్ కాపు కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం టిబిజికెఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పోటీ చేస్తుందని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారని తెలిపారు. ఆత్మసాక్షిగా ఓట్లేసి టీబీజీకేఎస్ ను గెలిపించాలని, సింగరేణిని కాపాడింది కేసీఆర్.. హక్కులను సాధించింది టీబీజీకేఎస్ అని, టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఇంతకాలం పదవులు అనుభవించి యూనియన్ మారేందుకు టిబిజికెఎస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సంస్థ కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేసిన పనులను చూసి కార్మికులు ఆత్మసాక్షిగా ఆలోచించి ఓటేసి టీబీజీకేఎస్ సంఘాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ ఎదుగుదలకు, సంస్థను లాభాల బాట పట్టించేందుకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థను కేసీఆర్ కాపాడారని, టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను సాధించిందని పునరుద్ఘాటించారు. కార్మికుల గొంతుక టీబీజీకేఎస్ బాణం గుర్తుపై ఓట్లేసీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్మికుల కోసం గతంలో ఎప్పుడూ లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు. సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఒక్క సమ్మె కూడా చేయనవసరం లేకుండా అన్ని పనులను, డిమాండ్లను సాధించుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మోరే భాస్కర్, కనుకుంట్ల శ్రీనివాస్(కేకే) , అనుదీప్ కుమార్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటి పిలుపుతో కాంగ్రెస్‌లో చేరా

**-టిబిజికెఎస్ ఎన్నికలకు దూరమైనందునే పొంగులేటితో ...**
**-ఐఎన్.టియు గెలుపు కోసం కృషి చేస్తాం**





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిర్ణయం తీసుకోవడం వల్లనే తాము కాంగ్రెస్ లో చేరామని కొత్తగూడెం ఏరియా నాయకులు ఎం.డి రజాక్ పేర్కొన్నారు. టిబిజికె ఎస్ కు రాజీనామా చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ లో చేరామని తెలిపారు.రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్.టియు విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ నాయకులను మంత్రి పొంగులేటి కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో ఐఎన్.టి.యుసి, ట్రేడ్ యూనియన్ లోకి కూడా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కార్తీక్ ,ఆంతోటి నాగేశ్వరావు , చెన్నకేశవరావు, గోపు కుమార్ స్వామి ,ఈ.మోహన్ రెడ్డి,చిలక రాజయ్య, ఎస్.కె గౌస్, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, కే నట్రాజ్, జల్లి కిరణ్, భీముడు, మురళీకృష్ణ, శ్రీనివాస్, భరత్ , శేఖర్,నాగ ప్రకాష్, యూసుఫ్, రఫీ,గుగ్గిల శ్రీనివాస్, వేజ్జల శ్రీనివాస్, శంకర్ బాబు, సురేష్ ,కలవల శ్రీనివాస్, చిరంజీవి, కొమురయ్య, చిట్టి బాబు, రమాకాంత్, ఈశ్వర్, కృష్ణ, రెహమాన్, ప్రేమ్, ప్రవీణ్ , రమేష్ , రెడ్డి, శివశ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణితమేధావి, శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– పట్టణపరిధిలోని పాల్వంచ సార్ చిల్డ్రన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణితమేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను, మ్యాథమెటిక్స్ డే గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.పుష్పలత మాట్లాడుతూ మానవ జీవితం అంకెలతో ముడిపడి ఉన్నదని, తన మేధా సంపత్తితో అతిక్లి ష్టమైన గణిత సమస్యలను సులువుగా పరిష్కరించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ భారతీయుడు కావడం దేశం గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకర్షించినది.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చేయాలి

**-కూలి బందు ప్రకటించాలి,**
**-ఇంటి స్థలం, సాగు భూములు పంపిణీ చేయాలి**
**- రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కు సమగ్ర శాసనం చేయాలని, రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు కూలి బందు ఇవ్వాలని, రాష్ట్రం లో సాగు భూమి, ఇండ్ల స్థలాలు లేని పేదలకు సాగభూమి, ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు కోరారు, శుక్రవారం మంచికంటి భవన్ లో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పది లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారందరికీ సాగు భూమి, ఇండ్ల స్థలాలు లేక పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. కొత్త ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకోవడం హర్షిస్తున్నామన్నారు. గ్రామీణ పేదల కు కనీస సౌకర్యమైన ఇంటి స్థలాలు, సాగు భూమి పంపిణీ చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.చిరంజీవి,నిమ్మల వెంకన్న,ఆలేటి కిరణ్,సహాయ కార్యదర్శి గడ్డం స్వామి, బత్తుల వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు బందెల చంటి, వేణు, షారోని,సరళ, లక్ష్మయ్య, నాగరత్నమ్మ,అబీద, తదితరులు పాల్గొన్నారు.

## శేఖరం బంజర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాలు నాయక్ ప్రమాణ స్వీకారం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని శేఖరం బంజార గ్రామం లో గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి నాయక్ కార్బారి, గ్రామ డెవలప్మెంట్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కమిటీ లో ఉన్న సభ్యులందరు గ్రామా అభివృద్ధి కోసం నీతి నిజాయితీ గా పని చేయాలనీ కోరుకుంటూ శుకృవరం ప్రమాణ స్వీకార మహొత్సవం కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమం లో నాయక్ గా బాలు నాయక్ ని, కార్బారీ గా సామా నాయక్ ని శంకర్ నాయక్, సురేష్ నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, రవి నాయక్, కిషోర్ నాయక్, శేఖర్ నాయక్,, రాజు నాయక్ నాను నాయక్, పవన్ నాయక్, అరుణ్ నాయక్ ని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో చుట్టూ పక్కల గ్రామ నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మాల మహానాడు వ్యవస్థపాక అధ్యక్షులు పి.వి రావు 18 వ వర్ధంతి

**-రాజ్యాంగ హక్కుల కోసం చేసిన పోరాటం, సేవలు చిరస్మరణీయం**
**-మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు**

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్ )– పట్టణ పరిధి లో మధుర బస్తీ లో మాలమహానాడు వ్యవస్థపక అధ్యక్షులు పి. వి. రావు 18 వ వర్ధంతి ని మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గిడ్ల పరంజ్యోతి రావు,జిల్లా మాల మహానాడు నాయకులు అంతోటి పాల్ హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి రావు మాట్లాడుతూ డా,, బి ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో ఎ స్సి ల ఐక్యత కోసం రాజ్యాంగ హక్కుల కోసం ఉన్నత ఉద్యోగాన్ని కుటుంబాన్ని సైతం వదిలి ఎస్ సి వర్గానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. సుప్రీం కోర్ట్ ద్వారా న్యాయ పోరాటం చేసి వర్గీకరణ రద్దు చేయటం అమలు కడానికి మహా త్యాగ%శీ% చేసిన మహా నాయకుడని కొనియాడారు. అనంతరం అంతోటి పాల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ఎ స్సి లు,అంబేద్కరిస్ట్ లు, పి.వి రావు ఆశయ సాధన కోసం పని చెయ్యాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి మెరుగు అనసూర్య, నియోజకవర్గ నాయకులు ఎన్. సత్తిరాజు, ఎం.నర్సయ్య,మెరుగు పూర్ణచందర్రావు, మాలమహానడు మహిళా జిల్లా నాయకురాలు ముదహమళ్ళ రోహిణి, బడికెలా సత్తమ్మ, గాలి దుర్గ భాయి, ఎర్ర గంగమ్మ తదితరులు ఉన్నారు.

